క్లుప్తంగా

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి



దరఖాస్తులు అందజేస్తున్న రైతులు

కమాన్‌పూర్: మండలంలో నూతనంగా పట్టాదారు పాసుబుక్ పొందిన రైతులు రైతు బీమా కోసం మండలంలోని గుండారం, లింగాల రైతు వేదికల్లో ఉన్న ఏఈవోల వద్ద బీమా చేయించుకోవాలని ఏవో బండి ప్రమోదుకుమార్ సూచించారు. 18–06–2023 వరకు తహసీల్దార్ డిజిటల్ సంతకం చేసిన పాస్‌బుక్ పొంది 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల లోపు వయసు కలిగిన వారు రైతుబీమా పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో కోరారు. రైతులు పట్టాదారు పాసుబుక్ లేదా తహసీల్దార్ డిజిటల్ జిరాక్స్ కాపీ, పట్టాదారు ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లతో వెళ్లి రైతువేదికలో అందించాలని కోరారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మొక్కలు అందజేస్తున్న సర్పంచ్ కావేరి

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామంలో హరితహారంలో భాగంగా ఆర్అండ్‌బీ రోడ్డు వెంట ఉపాధి హామీకూలీలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం సర్పంచ్ గొల్లె కావేరి చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

రామేశ్వరాలయం నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీకి సన్మానం

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని శ్రీరామేశ్వరాలయం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోరపల్లి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా తూడి కనకయ్య, దాసరి దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల కృష్ణాచారి, సంయుక్త కార్యదర్శిగా దాసరి రవి, కోశాధికారిగా వి.భూమయ్యను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని మాజీ ఎంపీపీ రామారావు, రైస్‌మిల్ మండల అధ్యక్షుడు చిటి కేశవరావు, సర్పంచ్ మోహన్‌రెడ్డి సన్మానించారు. శ్రీనివాసరావు, భాస్కర్‌రెడ్డి, శంకరయ్య, మల్లయ్య, అడ్డగుంట రాజేందర్ ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్ అందజేత



బ్యాగులు అందజేస్తున్న క్లబ్ నిర్వాహకులు

కమాన్‌పూర్: రామగిరి మండలంలోని బేగంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం గోదావరిఖని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటు బుక్స్ అందజేశారు. రత్నాపూర్ రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాల్‌రావు, జయప్రకాష్, రమణరావు, సర్పంచ్ పల్లె ప్రతిమ, హెచ్‌ఎం ఈశ్వరి, రజిత పాల్గొన్నారు.

విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలల గుర్తింపు

సుల్తానాబాద్: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో తక్కువ విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలను పక్కనే ఉన్న పాఠశాలల్లోకి విద్యార్థులను, ఉపాధ్యాయులను తరలిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంఈవో సురేందర్ తెలిపారు. స్థానిక ఎంఆర్‌సీ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 10 పాఠశాలలను గుర్తించామని, అందులో ఉన్న ఉపాధ్యాయులను, విద్యార్థులను డిప్యుటేషన్‌పై తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెచ్‌ఎంలు రాజేందర్, విజయరావు, మాధవీలత, సీఆర్పీలు వేగోళం కిరణ్‌గౌడ్, శ్రీలత, సదానందం, మంజుల, ప్రియాంక ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి 6వ వార్డులోని వర్షానికి కనకం కృష్ణ ఇల్లు నేలమట్టం కావడంతో కౌన్సిలర్ ఊట్ల వర ప్రదీప్ రూ.5వేలు అందజేశారు. కనకం కృష్ణ ఇంటిని ప్రభుత్వ అధికారులు పరిశీలించాలని కోరారు. దేవేందర్‌కుమార్, దుర్గయ్య, కుమార్, వసంత్, హేమన్‌రాజ్ పాల్గొన్నారు.

అండర్‌బ్రిడ్జి అవస్థలు తీరేదెన్నడు?

- పెద్దపల్లి నుంచి కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాలకు వెళ్లే మార్గం
- వర్షాకాలంలో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- ఎవరూ పట్టించుకోని వైనం



పెద్దబొంకూర్–దస్తగిరిపల్లి గ్రామాల మధ్య అండర్ బ్రిడ్జి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్–దస్తగిరిపల్లి గ్రామాల మధ్య ఉన్న రైల్వే (పెద్దపల్లి–కరీంనగర్ రైలుమార్గం) అండర్‌బ్రిడ్జి వద్ద రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పెద్దపల్లి నుంచి ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లోని పలు గ్రామాలతో పాటు హుజూరాబాద్ మీదుగా వరంగల్ వెళ్లేందుకు ప్రధాన రహదారిగా ఉపయోగపడే ఈ రోడ్డు అధ్వానంగా మారినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పెద్దపల్లి నుంచి కరీంనగర్‌కు వెళ్లే రైలుమార్గం కింద నిర్మించిన అండర్‌బ్రిడ్జితో చాలా ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని ఈ ప్రాంత ప్రజలు, వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతు చేయాలి..

రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద రహదారికి మరమ్మతు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే అండర్‌బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచి రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇంకా కొందరు ప్రమాదాలబారిన పడి క్షతగాత్రులవుతున్నారు. వీలైనంత త్వరగా అండర్‌బ్రిడ్జి వద్ద మరమ్మతు పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బంది



జిల్లా కేంద్రమైన పెద్దపల్లికి పనుల నిమిత్తం రాకపోకలు సాగించేందుకు ప్రజలు ముఖ్యంగా వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధ్వానంగా మారిన అండర్‌బ్రిడ్జి రోడ్డుకు మరమ్మతు చేపట్టి ఇబ్బందులు దూరం చేయాలి.

– పెర్క సంతోష్, కొత్తపల్లి

పట్టించుకోవడం లేదు



పెద్దపల్లి నుంచి కాల్వశ్రీరాంపూర్, ఓదెల, హుజూరాబాద్, జమ్మికుంట ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ రోడ్డు ఉపయోగపడుతుంది. ఈ మార్గంలోని అండర్‌బ్రిడ్జి వద్ద అవస్థలు పడాల్సి వస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదు. సమస్యకు పరిష్కారం చూపాలి.

– నూగిల్ల వీరేశం, పెద్దపల్లి

కళ్లకు గంతలు కట్టుకుని కార్మికుల నిరసన



జూలపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద



పెద్దపల్లిరూరల్: నిరసన తెలుపుతున్న కార్మికులు

జూలపల్లి: గ్రామపంచాయతీ కార్మిక, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు పురుషోత్తం డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట 8వ రోజు దీక్షా శిబిరంలో కళ్లకు గంతలతో పాల్గొని నిరసన తెలిపారు. సమ్మెలో సంపత్‌కుమార్, అప్సర్, చిప్ప సత్యం, రెడ్డిమల్ల నాగేశ్వర్, వేల్పుల భాస్కర్, స్వప్న, మల్లారపు రాజయ్య, న్యాతరి లచ్చయ్య, సంపత్, రాజేశం, స్వామి ఉన్నారు.

ధర్మారం: గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 8వ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండు మీదుగా కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని ర్యాలీ నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్: సమస్యలు పరిష్కరించాలంటూ వారంరోజులుగా సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు గురువారం కాల్వశ్రీరాంపూర్‌లో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. యూనియన్ మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య, నాయకులు దొడ్ల రాజబాబు, మెట్టు లక్ష్మన్, ఎండీ గౌసిద్దీన్, రామస్వామి, మధునయ్య, రాజేశ్వరి, లక్ష్మి, సంపత్, సురేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంఘీభావం

ఎలిగేడు: జీపీ, ఉద్యోగ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, ఎలిగేడు గ్రామ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు పెద్ది శ్రీనివాస్, అమ్ముల శ్రీనివాస్, గంధం విక్రమ్, శ్రీకాంత్, మల్లేశం, జానీ, తిరుపతి పాల్గొన్నారు.

ఓదెల: మండలంలో గురువారం పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. నాగయ్య, ప్రభాకర్, మల్లేశం, శ్రీనివాస్, లక్ష్మి, రమేశ్ పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. నాయకులు సూర్యం, జ్యోతి, అశోక్, ఖాజా, మురళి, రాజయ్య, శ్రీనివాస్, నరేశ్, ముస్తఫా, రాజేశ్వరి, నర్సయ్య, తిరుపతి పాల్గొన్నారు.

అల్ఫోర్స్ పాఠశాలలో హౌస్ ఎలక్షన్స్



ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థులు

సుల్తానాబాద్: ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని విద్యార్థులకు తెలిపేందుకే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో గురువారం అల్ఫోర్స్ హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటుహక్కు గురించి వివరించారు. విద్యార్థుల్లో ప్రాథమిక దశ నుంచే ఎన్నికలపై అవగాహన పెంచేందుకు ప్రతి ఏటా ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, వాటికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, పలువురు నాయకులను గురువారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చంద్రశేఖర్‌తో పాటు నాయకులు కనకయ్య, అజ్మత్, తిరుపతి, రవి, యాకూబ్, తాజ్, వెంకన్న, అరవింద్, ముబారక్, అంకుష్, హైదర్, శంకర్, లింగయ్య పార్టీఓల చేరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, కొలిపాక శ్రీనివాస్, గాదె మాధవి, నాయకులు సాబీర్‌ఖాన్, శ్రీధర్, రవి, శ్రీకాంత్, మహేశ్ తదితరులు ఉన్నారు.

యాత్ర విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: బహుజనులంతా ఏకమై రాబోయే ఎన్నికల్లో బహుజన రాజ్యం స్థాపించడం ఖాయమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లిలోని పార్టీ కార్యాలయంలో గురువారం బహుజన రాజ్యాధికార యాత్ర పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. నియోజవర్గంలోని సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లో 19 నుంచి 23 వరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ పర్యటన ఉంటుందని వివరించారు. బహుజనులంతా తరలివచ్చి ఈ పర్యటన విజయవంతం చేయాలని కోరారు. నాయకులు విజయ్, సంజయ్, దాసరి హనుమయ్య, సవిత, రాజు, వెంకటేశ్, రియాజ్, రాజనర్సయ్య, మల్లేశ్, తిరుపతి, శేషాద్రి, రవికుమార్, ప్రసన్న, దుర్గయ్య, రాకేశ్, స్వామి, గోపాల్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

ఎలిగేడు: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి బీఆర్‌ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, నాయకులు కోటగిరి శ్రీకాంత్, రామచంద్రారెడ్డి, ముంజం మల్లేశం, అమ్ముల శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, గంధం విక్రమ్, బండ రమేశ్‌బాబు, జానీ, అజీమ్, రాజేశం, కుడుదుల తిరుపతి, సంపత్, కొమురయ్య, సమ్మయ్య, శంకర్, అర్రూస్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఉచిత కంటివైద్య పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించారు. 100మందికి కంటిపరీక్షలు నిర్వహించగా 38మందికి ఆపరేషన్లు నిర్వహించాల్సి ఉన్నట్లు గుర్తించామని క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. జెండా కూడలిలో 250 మందికి అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. సభ్యులు బషీర్, శశాంక, జయపాల్‌రెడ్డి, రమేశ్, రాంచంద్రారెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.

కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది

పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని వామపక్ష సంఘాలకు చెందిన నాయకులు కడారి సునీల్, ముత్యంరావు, తోట వేణు, సూర్యం, విశ్వనాథ్, కిరణ్‌రెడ్డి ఆరోపించారు. పెద్దపల్లిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన జిల్లాస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజారత్నం, జ్యోతి, రమేశ్, ప్రసాద్, శంకర్ ఉన్నారు.

ఉచిత మెడికల్ క్యాంప్



రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర మెడికల్ స్టోర్ వారి సౌజన్యంతో గురువారం స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలోని డాల్ఫిన్ ఆసుపత్రిలో గురువారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. 200 మందికి గోదావరిఖని అగస్త్య హాస్పిటల్ డాక్టర్ రవి కొట్టి షుగర్, బీపీ, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైకే ఫౌండేషన్ అధ్యక్షుడు కండెం సురేశ్, సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

గోదావరిఖనిటౌన్: 2004 తర్వాత నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు గురువారం స్థానిక ప్రధాన చౌరస్తాలో వినతిపత్రం అందజేశారు. సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కిరణ్‌కుమార్, రఘుబాబు, రవీందర్‌రెడ్డి, వహీద్‌ఖాన్, లక్ష్మణ్, నర్సింగం, కిష్టయ్య, రాజమౌళి, సతీశ్, కవిత, రజినీ, సునీత, రాధిక, అనురాధ, వసంత పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌పూర్: రామగిరి మండలంలోని బేగంపేట, రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు నష్టం కలిగిస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి కుల్ల రాజేందర్, బండారి తిరుపతి, అంజయ్య, రాజేశ్వరి, సంపత్, సదానందం, స్వామి, తిరుపతి, రవీందర్, వీరాస్వామి, రమాదేవి, వెంకటేశ్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్‌ఎస్ నాయకుల నిరసన



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మంథని: టీపీసీసీ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ నాయకులు గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని పవర్‌హౌస్‌కాలనీ సబ్‌స్టేషన్ ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, మంథని మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, జెడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ ఉన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ గ్రామంలో పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం దహనం చేశారు. రైతుల ఉచిత విద్యుత్ విషయంలో ఇటీవల రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గ్రామంలో శవయాత్ర నిర్వహించి అనంతరం గ్రామ సబ్‌స్టేషన్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జయ్యారం ఎంపీటీసీ గంగాధర రమేశ్‌గౌడ్, పుట్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, నాయకులు పున్నం సాగర్, కొప్పు రాజేశం, మదన్‌మోహన్‌రావు, నారమల్లయ్య, మేకల రమేశ్, దేవేందర్, రవి, నరేశ్‌తో పాటు పుట్నూర్, గుడిపల్లి, జయ్యారం, కుక్కలగూడుర్ గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦రేపు మండల సమావేశం

జూలపల్లి: మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీడీవో సమావేశ హాలులో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వేణుగోపాలరావు తెలిపారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మన్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొనాలని కోరారు.

✦నేడు మండల పరిషత్ సమావేశం

కమాన్‌పూర్: రామగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ ఆరెల్లి దేవక్క అధ్యక్షతన శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

✦ఎంఆర్‌సీకి చేరిన బుక్స్

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఈ ఏడాది నుంచి బుక్స్ సైతం పంపిణీ చేస్తోంది. సుల్తానాబాద్ మండల కేంద్రానికి గురువారం బుక్స్ చేరినట్లు ఇన్‌చార్జి ఎంఈవో సురేందర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్స్ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

✦ప్రయాణికుడికి మక్కాన్‌సింగ్ అభిమానుల సాయం

రామగుండం: రైలులో ఓ ప్రయాణికుడు తన పర్సు పోగొట్టుకోవడంతో గురువారం పట్టణంలోని మక్కాన్‌సింగ్‌ఠాకూర్ అనుచరులు ప్రయాణికుడికి ఆర్థికసాయం అందజేసి మిత్రుత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్ నుంచి నాగపూర్ వెళ్తున్న కుమార్ అనే ప్రయాణికుడు జర్నీలో పర్సు పోగొట్టుకున్నాడు. అదే బోగీలో ప్రయాణిస్తున్న రామగుండంకు చెందిన ఓ ప్రయాణికుడు, డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌కు ఈ విషయం తెలియజేశాడు. స్పందించిన ఠాకూర్ తన అనుచరులను ఆదేశిస్తూ సదరు రైలులో పర్సు పోగొట్టుకున్న వ్యక్తికి రామగుండం రైల్వేస్టేషన్‌లో కలిసి సాయం అందజేయాలని సూచించారు. స్పందించిన అభిమానులు రైలులో ప్రయాణిస్తున్న కుమార్ అనే ప్రయాణికుడికి సాయం అందజేశారు. ఠాకూర్‌కు కుమార్ కృతజ్ఞతలు తెలిపాడు.

✦గొర్రెల యూనిట్లు పంపిణీ

కమాన్‌పూర్: మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన గొర్రె కాపరులకు ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెల యూనిట్లను గురువారం సర్పంచ్ పల్లె ప్రతిమ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సబ్సిడీ గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి దుర్గాప్రసాద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమ్య పాల్గొన్నారు.

✦మోడల్‌స్కూల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాల మోడల్ స్కూల్లో 2023–24 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు మిగిలిన సీట్లకు విద్యార్థుల నుంచి ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు హాస్టల్ వసతి సౌకర్యం ఉన్నట్లు పేర్కొన్నారు. వివరాలకు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ 99122 87417 నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

మాదిగ హక్కుల దండోరా అధ్యక్షుడిగా కొండయ్య

ఎలిగేడు: మాదిగ హక్కుల దండోరా(ఎంహెచ్‌డీ) మండల అధ్యక్షుడిగా ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి కొండయ్యను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు కొండయ్య తెలిపారు. కమిటీల పునర్‌నిర్మాణంలో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

హరితహారం మొక్కలను కాపాడాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

జూలపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తున్న హరితహారం మొక్కలను కాపాడాలని ఎంపీడీవో వేణుగోపాలరావు సూచించారు. మండలంలోని చీమలపేటలో గురువారం సర్పంచ్ తొంటి పద్మ బుచ్చన్నతో కలిసి గ్రామంలోని నర్సరీలో పెంచిన మొక్కలు నాటేందుకు పంపిణీ చేశారు.

పెద్దపల్లిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బుధవారం తలపెట్టిన బంద్‌లో పాల్గొన్న సంఘ నాయకులపై కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు భౌతికదాడులకు పాల్పడడం సిగ్గుచేటని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో గురువారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు బాలసాని లెనిన్, సీపెల్లి రవీందర్, ప్రశాంత్, శ్రీకాంత్, స్టాలిన్, సాయిరాం పాల్గొన్నారు.